RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

TV 4 తెలుగు

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 121 ఆదివారం ఫిబ్రవరి 23 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# నిఘా నిద్రపోతుంటే
# ధగా దండుకుంటుంది....?




**-ఉప్పల్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సబ్ రిజిస్టార్ కార్యాలయంలో నిఘా నిద్ర పోతుంటే ధగా దండుకుంటుంది...?**

**ఉప్పల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రోజు రోజుకూ అవినీతి రాజ్యమేలుతోంది....?**

**డాక్యుమెంట్ నంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిన అటెండర్లు పెన్సిల్‌తో కోడ్ వేసిపంపుతారు ఇక్కడ ...?**

**ఉప్పల్ మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బ్రోకర్లు చెప్తేనే పనిచేస్తరని జిల్లాలో గుసగుసలు వినిపిస్తున్నాయి రిజిస్ట్రేషన్ కి వొచ్చినవారి బహిరంగంగానే ఆరోపిస్తున్నారు...? లిఇంత తంతు జరుగుతున్నా జిల్లాలో జాడ లేని ఏసీబీ...?**

**- కార్యాలయానికి ప్రజలు నేరుగా వెళ్తే ఏ పనీ జరుగదు.. ఏ చిన్న పనైనా బ్రోకర్లను కలవాల్సిందే..**




స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం ఫిబ్రవరి23 (మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ):ఉప్పల్ మేడ్చల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో నిఘా నిద్ర పోతుంటే ధగా దండుకుంటుంది. ఉప్పల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రోజురోజుకూ అవినీతి రాజ్యమేలుతోంది.డాక్యుమెంట్ నంబర్లను రిజిస్టార్‌లో నమోదు చేయాల్సిన అటెండర్లు పెన్సిల్‌తో కోడ్ వేసిపంపుతారు ఇక్కడ . ఉప్పల్ మేడ్చల్ మల్కాజ్ గిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బ్రోకర్లు చెప్తేనే పనిచేస్తరని జిల్లాలో గుసగుసలు రిజిస్ట్రేషన్ కి వొచ్చినవారి బహిరంగంగానే ఆరోపిస్తున్నారు...? లిఇంతతంతు జరుగుతున్నా జిల్లాలో జాడ లేని ఏసీబీ.కార్యాలయానికి ప్రజలు నేరుగా వెళ్తే ఏ పనీ జరుగదు.. ఏ చిన్న పనైనా బ్రోకర్లను కలవాల్సిందే.. అయితే స్లాట్ బుక్కింగ్ చేసుకున్న వారు రిజిస్ట్రేషన్ చేసుకుంటే ప్రతి డాక్యుమెంట్‌కు రూ. 50000 వేల రూపాయలకు తగ్గకుండా వసూళ్లు చేస్తున్నారు. అదే నాన్ స్లాటింగ్ అయితే రూ. 100000 రూపాయల వరకు వసూళ్లు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో ఎక్కడ లేని విధంగా రిజిస్ట్రేషన్లు కొనసాగుతుండటంతో సబ్ రిజిస్ట్రార్‌లు ఇక్కడ పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నారు బహిరంగ ఆరోపణలు...ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని అన్ని పత్రాలతో ప్రజలు వస్తున్నప్పటికీ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది మాత్రం బ్రోకర్లు సూచించిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారు. నేరుగా వచ్చిన వారిని గంటల తరబడి కూర్చోబెట్టడంతో చివరకు వారు సైతం బ్రోకర్లను ఆశ్రయించాల్సి వస్తున్నది డాక్యుమెంట్ నంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిన అటెండర్లు పెన్సిల్‌తో సంబంధిత డాక్యుమెంట్ రైటర్ పేరు, ఎన్ని డాక్యుమెంట్లు నమోదయ్యాయో రాసుకుంటున్నారు. కార్యాలయం వేళలు ముగిసిన తర్వాత అధికారులు, సిబ్బంది వాటాలు తీసుకొని వెళ్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఉప్పల్ మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్ల దందాకు అడ్డుకట్ట వేయకుంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుంది. ప్రజలే భూమి, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ల కోసం నేరుగా కార్యాలయానికి వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది... (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మరో ఎపిసోడ్ 3 మీ ముందుకు)

